2 | మంగళవారం | 30 జనవరి 2024

RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com



# రాజ్యసభ ఎన్నికల నగారా

- షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ
- ఏప్రిల్ ఖాళీకానున్న 56 సీట్లు
- ఫిబ్రవరిలో ఎన్నికలకు ఏర్పాట్లు
- తెలుగు రాష్ట్రాల్లో 3 చొప్పున ఖాళీలు

పభాత సూర్యుడు, హైదరాబాద్ : లోక్‌సభ సాధారణ ఎన్నికల కంటే ముందుగానే రాజ్యసభ ఎన్ని కల నగారా మోగింది. సోవారం రాజ్యసభ ఎన్ని కల షెడ్యూల్ వెలువడింది. ఈ ఏడాది ఏప్రిల్ నాటితో రాజ్యసభలో 15 రాష్ట్రాల తరపున ప్రాతినిథ్యం వహిస్తున్న 56 సీట్లు ఖాళీ కాను న్నాయి. అంతకంటే కొత్త సభ్యుల ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం షెడ్యూల్‌ను ప్రకటిం చింది. ఫిబ్రవరి 8న నోటిఫికేషన్ జారీ కానుం ది. ఫిబ్రవరి 15 వరకు నామినేషన్ల స్వీకరణ, 27 పోలింగ్, అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించాలని నిర్ణయించింది.


# సమాచారం చేరవేతలో పత్రికలదే పెద్దపీట

- ఎన్‌సిఆర్ అధినేత, సీఎండీ నల్ల మధుసూదన్ రెడ్డి
- ప్రభాతసూర్యుడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్ - ప్రభాతసూర్యుడు : మారుమూల గ్రామాల సమాచారాన్ని కూడా ప్రజలకు చేరవేయడంలో దిన పత్రికలు ప్రథమ స్థానంలో నిలుస్తాయని ఎన్ సి ఆర్ అధినేత నల్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రభాత సూర్యుడు దినపత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్ను ఎం సి ఆర్ డెవలపర్స్ అధినేత నల్ల మధుసూదన్ రెడ్డి ఎల్బీనగర్ లోని ఎన్.సి.ఆర్ డెవలపర్స్ కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా నల్ల మధుసూదన్ రెడ్డి ప్రజలకు, రియల్ వ్యాపార మిత్రులకు, సన్నిహితులకు, పత్రికా యాజమాన్యం మరియు సిబ్బందికి నూతన సంవత్సర, సంక్రాంతి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి డిజిటల్ ప్రపంచంలో సోషల్ మీడియాకు ధీటుగా దిన పత్రికలు కూడా ఎప్పటి కప్పుడు రూపాంతరం చెందుతూ.. నూతన వరవడితో, కొత్త పుంతలు తొక్కుతు నిమిషాల వ్యవధిలోనే సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నాయని కొనియాడారు. ప్రభాత సూర్యుడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పుర-



ప్రభాత సూర్యుడు దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరిస్తున్న నల్ల మధుసూదన్ రెడ్డి తదితరులు



ఎన్‌సిఆర్ డెవలపర్స్ సిఎండి నల్ల మధుసూదన్ రెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న పత్రికా ఎడిటర్ చెరుకు ఉపేందర్ గౌడ్.

స్కరించుకొని పత్రిక ఎడిటర్ చెరుకు ఉపేందర్ గౌడ్ ఎన్.సి.ఆర్ డెవలపర్స్ చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ నల్ల మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్వీఎల్ రియాల్టర్స్ నిర్వాహకులు వనం ప్రకాష్, ఫార్మ కెం ఫార్మాస్యూటికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ పోతరాజు ప్రవీణ్ కుమార్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉప్పల ప్రభాకర్, చామల వెంకన్న, ఎస్ రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి తదితరులు

# సమస్యల వెలికితీతలో పత్రికలే కీలకం

- మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్నచిరంజీవి
- ప్రభాత సూర్యుడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు : ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలపడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి అన్నారు. సోమవారం ప్రభాత సూర్యుడు దినపత్రిక 2024 సంవత్సర నూతన క్యాలెండర్ను మున్సిపల్ కమిషనర్ ఎస్ రవీందర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తూ, ప్రజల సమస్యలను తెలియపరచడంలో, పరిష్కరించడంలోనూ ప్రముఖ పాత్ర వహిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ అశోక్ కుమార్, టిపిఓ శ్రీకాంత్, మేనేజర్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అశోక్ కుమార్, ఆర్ఐ హరి కుమార్, అకౌంటెంట్ మాధురి లత, సిస్టం మేనేజర్ సౌజన్య, కంప్యూటర్ ఆపరేటర్లు జబీనా, మంగాదేవి, గణేష్, సిహెచ్ రమేష్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది మహేష్, ఆఫీస్ అసిస్టెంట్ మధు మున్సిపల్ కాంట్రాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



అవార్డును అందుకుంటున్న డాక్టర్ ఆర్ఎస్ కుమార్

# మనం ఫౌండేషన్ ఫౌండర్‌కు అరుదైన గౌరవం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : మనం ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్.ఎస్.కుమార్ కు అరుదైన గౌరవం లభించింది. ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సౌజన్యంతో గౌరవ డాక్టరేట్ అవార్డును సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవార్డు పొందినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..డాక్టరేట్ అవార్డు పొందడం అదృష్టంగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు. అందరి సహకారంతో ఈ అరుదైన గౌరవం దక్కిందని ఆర్ఎస్.కుమార్ అన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని సేవలను అందించి ప్రముఖులు,పెద్దల మన్ననలను అందుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ కుమార్కు పలువురు ప్రముఖులు, ఎన్నారైలు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు ప్రధాన కార్యక్రమంలో ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ప్రతినిధి, స్ఫూర్తి ఎన్జీవో ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ గారు, నరసింహా రావు గంజి, కాసుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




బండరావిరాల గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి

# గ్రామాల అభివృద్ధి సీఎం రేవంత్ సారథ్యంలోనే సాధ్యం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని బలిజగూడ, బాచారం, బండరావిరాల, చిన్న రావిరాల గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి, సర్పంచులు బుర్ర వీర స్వామి గౌడ్, కవాడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ దంతూరి అనిత మహేందర్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న కోట రాధా లక్ష్మారెడ్డి తదితరులు

# పిగ్లిపూర్ సర్పంచ్ బిఆర్ఎస్‌కు గుడ్‌బై

- ఎమ్మెల్యే మల రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరిక
- పదవీ వ్యామోహంతోనే చేరికలంటూ విమర్శలు

రంగారెడ్డి - ప్రభాత సూర్యుడు : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో కదలికలు మొదలయ్యాయి. ఈ జనవరి నెలాఖరుతో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న వేళ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు షురువ-య్యాయి. అబ్దుల్లాపూర్ మెట్ మండలం పిగ్లిపూర్ సర్పంచ్ కోట రాధా లక్ష్మారెడ్డి సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కోట రాధా లక్ష్మారెడ్డి తన అనుచర వర్గంతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

**పదవి వ్యామో హంతోనే కాంగ్రెస్ పార్టీలోకంటు విమర్శలు**

రెండు రోజుల్లో సర్పంచ్ ల పదవీకాలం ముగుస్తున్న తరు ణంలో పిగ్లిపూర్ సర్పంచ్ కోట రాధా లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడంతో సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కోట రాధా లక్ష్మారెడ్డికి సర్పంచ్ పదవి పై ఉన్న వ్యామోహంతోనే కాంగ్రెస్ పార్టీలోకి చేరారని బిఆర్ఎస్ నాయకులే కాకుండా, స్థానిక కాంగ్రెస్ పార్టీ వర్గాలు కూడా గుసగుసలాడు తున్నారు. అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం, ఎలాగో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండడంతో కాంగ్రెస్ పార్టీలో చేరితే మళ్ళీ సర్పంచ్ పదవిని ఎలాగైనా చేజిక్కించుకోవచ్చని దురుద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారే తప్ప, కాంగ్రెస్ చేసే అభివృద్ధిని చూసి ఏమాత్రం కాదని స్థానికంగా విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.



# పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలి

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

ప్రభాత సూర్యుడు, హైదరాబాద్ : మానవాళికి జీవ నాడి పర్యావర-ణమే అని, ఆ పర్యావరణాన్ని కాపాడుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సోమవారం ఆయన " ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఏ వ్యవస్థ అయినా, ఏ తరం అయినా అభివృద్ధి జరగాలి అంటే ప్రకృతి కరుణ ఉండాల్సిందేనన్నారు. నాంపల్లి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి హైదరాబాద్ విభాగం అధ్యక్షులు నర్సయ్య, కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి

- కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బహుజన సమాజ్ పార్టీ నాయకులు గ్యార మల్లేష్

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములను కాపాడాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్కు సోమవారం ఫిర్యాదు చేసి వినతి పత్రాన్ని అందజేశా-రు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 195, 182, 206 అండ్ 238 ప్రభుత్వ భూములను కొందరు స్థానిక బిఆర్ఎస్ నాయకులు అధికార బలంతో కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు తూతూ మంత్రంగానే చర్యలు తీసుకుంటున్నారే తప్ప, అక్రమా-ర్కులను నిలువరించలేక పోతున్నారని పేర్కొన్నారు. గౌరెల్లి గ్రామ రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 195 లో స్థానిక బిఆర్ఎస్ నాయకుడు, సహకార సంఘం చైర్మన్ లెక్కల విట్టల్ రెడ్డి 6 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని, సర్వే నెంబర్ 206 లో బిఆర్ఎస్ పార్టీ చెంది జిల్లా కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ ఖాన్ 1 ఎకరం ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నెంబర్ 238లో అనాధాశ్రమం పేరుతో రెండు ఎకరాల ప్రభుత్వ



భూమిని, బాటసింగారం గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 10 లో మరియు మజీద్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కొందరు ప్రజాప్రతినిధులు కొల్లగొడుతున్నారని వివరించారు. అదేవిధంగా పెద్ద అంబర్పేట్ గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 104,105, 244 లో ప్రభుత్వ భూమిని జీవో 59 ను అడ్డు పెట్టుకొని కబ్జాలకు పాల్పడుతున్నారని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ కబ్జాలకు పాల్పడుతున్న కబ్జాదారులపై, అందుకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కార్యదర్శి యంజాల ప్రహ్లాద్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, చేంచల దన్ రాజ్, చెంచల చిరంజీవి, యంజాల రాంబాబు పాల్గొన్నారు.